بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 30.03.2018 (Telugu)**

## నా బైఅత్ చేసిన తరువాత అనుచరులను ఆదర్శముగా తీసుకోవాలని, అప్పడే మహ్దీ, మసీహ్ అవతరణ తరువాత ఏర్పడే అందమైన సమాజము ఏర్పడునను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పదములను మనము సదా గుర్తుంచుకోవలెను

**సీరియా నివాసులైన గౌ॥ బిలాల్ అదల్బి , గౌ॥ సలీమా మీర్ మాజీ సదర్ లజ్న కరాచి అధ్యక్షురాలి సత్ప్రస్తావన**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 30.03.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హ॥జ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఆం॥హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక అనుచరులు. హ॥జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ హరామ్ కుమారులు వీరు. అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ హరామ్ అనుచరుల గురించి నేనింతకు ముందు కొన్ని జుమాల క్రితం ఇట్లు ప్రస్తావించి వుంటిని. వారు అమరులైనప్పుడు ఆం॥హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీ కోరిక ఏమిటి? నేను తీర్చుతానని అల్లాహ్ తఆలా వారిని అడిగినప్పుడు వారిట్లు సమాధానిమిచ్చిరి. ఓ అల్లాహ్! నా కోరిక ఏమనగా! మరల బ్రతికి ప్రపంచమునకు వెళ్లి మరల నీ మార్గములో అమరుడను కావాలని నేను ఆశించుచున్నాను. అల్లాహ్ తఆలా ఇట్లనెను. ఇది సాధ్యము కాదు. ఎందుకనగా మరణించిన వారు మరల ప్రపంచమునకు వెళ్లరు. ఈ సంఘనటతో వారి త్యాగ ప్రామాణికము తెలియును, అల్లాహ్ తఆలా వారితో అసాధారణ రీతిలో వ్యవహరించిన తీరు స్పష్టమగును. హ॥జ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ బాల్యములోనే 'బైఅత్ ఉక్బా సానియా'లో సమయమున బైఅత్ చేసిరి. హ॥జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ హరామ్ సంఘటనలో మరో ప్రస్తావన కూడ వచ్చెను. తోటలోని ఫలములను విక్రయించి నేను యూదునితో తీసుకొన్న ఋణమును తీర్చుమని వారు తమ కుమారున్ని ఆదేశించి వుంటిరి. వారు ఆ ఋణమును తీర్చి వేసిరి. తోటలు, ఫలముల బదులు ఋణము తీసుకునే ఆచారము ఆ కాలములో వుండెడిది. తమ అవసరాలను తీర్చుకొనుటకు హ॥జ్రత్ జాబిర్ కూడ ఋణము తీసుకునేవారు.

హ॥జ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇట్లు ఉల్లేఖించిరి. మదీనాలో ఒక యూదుడుండెను. నా తోటలోని క్రొత్త ఖర్జూరపు పంటను కోసేంత వరకు నాకు ఋణమిచ్చేవాడు. ఒకసారి సంవత్సరము గడిచిపోయెను కాని పంట తక్కువ వచ్చెను. ఆ యూదుడు నిర్ణీత సమయమున తన ఋణము వసూలు చేయుటకు వచ్చెను. నేను అతనితో మరో సంవత్సర గడువు అడిగితిని కాని అతడు నిరాకరించెను. ఈ సంఘటన ఆం॥హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియగా మనము వెళ్లి యూదునితో కొంత గడువు అడుగుదాము పదా అని వారు అనుచరులతో అనిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం కొందరు అనుచరులతో కలిసి నా తోటకు వచ్చి, యూదునితో మాట్లాడిరి. కాని ఆ యూదుడు ఒప్పుకోలేదు. ఇంతలో నేను తోటలోని కొన్ని ఖర్జూరములు తెంపి వారు సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందించితిని. వారు వాటిని సేవించిరి. జాబిర్! నీ తోటలో విశ్రాంతి కొరకు గుడిసె ఎక్కడున్నదని అడిగిరి. నేను చెప్పగా అక్కడ నా కొరకు చాప పరుచు, నేనక్కడ కొంచెం సమయము వరకు విశ్రాంతి తీసుకుంటానని అనిరి. నేను అలాగే చేసితిని. వారక్కడ నిద్రించిరి. వారు మేల్కొన్నప్పుడు నేను మరొక్కసారి కొన్ని ఖర్జూరములు అందించితిని. వాటిలోని కొన్నిటిని వారు తినిరి. నిలిచి ఆ యూదునితో మరల మాట్లాడిరి. అయినను అతడు ఒప్పుకోలేదు. వారు రెండవసారి తోటను సందర్శించి జాబిర్! పంట కోయడం మొదలు పెట్టు, యూదుని ఋణము తీర్చువేయుమని అనిరి. నేను పంట కోయడం మొదలు పెట్టితిని. అప్పుడు వారు ఖర్జూర వృక్షములలోనే నిలిచి వుండిరి. నేను పంట కోసివేసి యూదుని ఋణము తీర్చి వేసితిని. అయినను కొన్ని ఖర్జూరములు మిగిలిపోయెను. ఈ శుభవార్తను నేను హుజూర్‌కు తెలిపితిని. నేను అల్లాహ్ ప్రవక్తనని నేను సాక్ష్యమిస్తానని హుజూర్ అనిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ సంఘటనలో ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆప్యాయత, దుఆ ఆమోదము వలన ఫలములలో శుభము ఏర్పడినట్లు మనము చూచినట్లే ఋణము తీర్చుటకు అనుచరులు వ్యాకులత చెందేవారని మనకు కనిపించును. ఇటువంటి స్ఫూర్తి నిజమైన విశ్వాసుని ఒక ప్రత్యేకత కావలెను. అహ్మదీయులై దీని గురించి ఆలోచించరు. ఋణము చెల్లించుటకు వెనుకాడుతారు. సంవత్సరములు గడిచిపోతాయి, వాజ్యములు నడుస్తుంటాయి. నా బైఅత్ చేసిన తరువాత అనుచరులను ఆదర్శముగా తీసుకోవాలని, అప్పుడే మహ్దీ, మసీహ్ అవతరణ తరువాత ఏర్పడే అందమైన సమాజము ఏర్పడునను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పదములను మనము సదా గుర్తుంచుకోవలెను.

ఋణము తీర్చు ప్రాముఖ్యత గురించి హ్రజత్ జాబిర్‌తో ఒక కథనము గలదు. ఒక అనుచరునిపై రెండు దీనార్ల ఋణముండగా వారు మృతి చెందిరి. ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వలసల్లం అతని అంత్యక్రియ ప్రార్థన చదివించుటకు నికారించిరి. ఋణము నేను చెల్లిస్తానని మరో అనుచరుడు బాధ్యత తీసుకొనెను. అప్పుడు వారు (సల్లం) అంత్యక్రియ ప్రార్థన చదివించిరి. బాధ్యత తీసుకున్న వ్యక్తిని నీవు చెల్లించినావా లేదా? అని రెండవ రోజు అడిగిరి కూడ. ఋణము తీర్చు ప్రాముఖ్యత ఇది. ఇలా కలత చెందవలెను. హ్రజత్ జాబిర్‌తో మరో కథనము కూడ ఇట్లు లభించును. ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఒక విశ్వాసి ధనము వీడినచో అది అతని కుటుంబ సభ్యులకు లభించును. కాని ఆస్తిపాస్తులున్నను ఋణము చెల్లించేందుకు సరిపోనిచో, నిరాధార సంతానమును వీడినచో అతని ఋణము చెల్లించు అతని సంతానమును పోషించు భాధ్యత ప్రభుత్వ తీసుకొనును. అనాథను పోషించుట, అతని అవసరాలను తీర్చుట గురించి ఇస్లాంలో గట్టిగా బోధించబడెను. ఈ రెండు సంఘటనలు వివిధ సందర్భమునకు చెందినవి. మొదటి సందర్భములో ఋణ ప్రాముఖ్యతను తెలుపుటకు సంబంధిత బంధువులు బాధ్యత తీసుకోవాలని సూచించిరి. రెండవ సందర్భమున అనాథల పోషణ, అతని ఋణము చెల్లించుట ఇస్లామీయ ప్రభుత్వ బాధ్యత అని సూచించిరి. ఎలా మనము మన పౌరుల హక్కులు చెల్లించాలని ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు సూచించిరి. కనుక ఇందులో ఇస్లామీయ ప్రభుత్వముల కొరకు గుణపాఠము గలదు. కాని దురదృష్టవశాత్తు ఇస్లామీయ ప్రభుత్వములలో అధికంగా పౌరుల హక్కులు ఉల్లఘించబడుచున్నవి.

హ్రజత్ జాబిర్‌ను ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కనికరించినట్లు మరో సంఘటన ఇట్లు గలదు. ఉల్లేఖడిట్లు తెలిపెను. నేను హ్రజత్ జాబిర్ అబ్దుల్లాహ్ అన్సారి వద్దకు వచ్చి, మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వినిన విషయమును తెలుపమని అంటిని. హ్రజత్ జాబిర్ ఇట్లనిరి. ఒక ప్రయాణములో నేను వారు (సల్లం) వెంట వుంటిని. మేము మదీనాకు తిరిగి వచ్చిన అనంతరం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. తమ కుటంబ సభ్యుల వద్దకు త్వరగా వెళ్లదలచిన వారు వెళ్లవచ్చును. హ్రజత్ జాబిర్ ఇట్లనిరి. ఇది విని మేము త్వర త్వరగా వెళ్ళితిమి. ఖాకి రంగు గల నా ఒంటెపై నేను కూర్చొంటిని. దానిపై ఎలాంటి మరక లేకుండెను. ప్రజలు నా వెనుక వుండిరి. వెళ్లుచుండగా నా ఒంటె అకస్మాత్తుగా ఆగిపోయెను. నేను ఎంత నడిపినా వెళ్ళలేదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దానిని చూచి కొంచెం గట్టిగా కూర్చొ అని నాతో అనిరి. ఇట్లని తమ కొరడాతో ఒక్కసారి కొట్టిరి. ఒంటె ఎగిరి గంతేసి నడవడం మొదలు పెట్టెను. అనంతరం చాలా వేగంగా నడిచెను. ఈ ఒంటెను విక్రయిస్తావా? అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. అవును విక్రయిస్తానని నేనంటిని. మేము మదీనాకు చేరుకోగా ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనేక అనుచరులతో కలిసి మస్జిద్‌లోకి ప్రవేశించిరి. నేను కూడ వారి వెంటి వెళ్ళితిని. ఆ ఒంటెను మస్జిద్ బయట ఒక రాయికి కట్టివేసితిని. ఇది మీ ఒంటె అని నేను వారికి చెప్పితిని. వారు బయటికి వచ్చి ఒంటెను మంచిగా పరిశీలించి ఇది మా ఒంటె అని అనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనేక బంగారు నాణేలు పంపించి, వీటిని జాబిర్‌కు ఇవ్వమని అనిరి. వారిట్లనిరి. నీవు పూర్తి ధర పొందినావా అనిరి. అవునని నేనంటిని. ఈ ధర, ఈ ఒంటె నీదేనని వారంటిరి. ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కరుణించి ఆ ఒంటెను కూడ నాకు తిరిగిచ్చిరి. ధర కూడ చెల్లించిరి. ఈ విధముగా ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో, పిల్లలతో కరుణతో వ్యవహరించేవారు. అల్లాహ్ తఆలా ఆయా అనుచరుల స్థాయిని పెంచుగాక! వారి పుణ్యములను కొనసాగించు అనుగ్రహము అల్లాహ్ తఆలా

మనకు కలిగించుగాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను ఇద్దరు వినమ్రుల సద్గుణములను ప్రస్తావింతును. మొదటివారు సీరియాకు చెందిన గౌ॥ బిలాల్ అదల్బి గారు. కొద్ది రోజుల క్రితం కార్ దుర్ఘటనలో తీవ్ర గాయాలపాలై 17 మార్చి 2018 తేదీన రాత్రి ఒకటిన్నరకు గుండె నొప్పితో మృతి చెందిరి. اناللهوانااليهراجعون. బిలాల్ గారు 1978 సం॥లో జన్మించిరి. వారికి 17 సం॥ల వయసులో జమాఅత్ పరిచయం అయ్యెను. కొంత కాలము తరువాత వారు బైఅత్ చేసిరి. సీరియా సదర్ జమాఅత్ ఇట్లు వ్రాసిరి. బిలాల్ గారు స్పోర్ట్స్ గార్మెంట్ దుకాణము నడిపేవారు. అవసరమున్న సోదరులందరికి వీరు సహాయము చేసేవారు. చాలా అభిమానము గల వారు. ధరించుటకు ఏమియును లేని వారిని చూచి తల్లడిల్లి పోయేవారు. తమ పిల్లలను మంచిగా చూసుకునేవారు. వారిని మంచి పాఠశాలలో చేర్పించిరి. ఎంతో క్రమం తప్పకుండా చందాల లెక్కలు చూసుకొని చందాలు చెల్లించేవారు. ప్రజా సేవ చేసేవారు, నమాజులు, ప్రార్థనను ఎంతో శ్రద్ధతో చేసేవారు. ఖిలాఫత్‌తో గట్టి సంబంధము నెరిపేవారు. ప్రతి ఖుత్బా వినేవారు. ఖుత్బా సారాంశము వచ్చే ఖుత్బాలో నేను వినిపించేటప్పుడు ముఖము క్రిందికి వేసి రోధించేవారని సదర్ గారు తెలిపిరి. వర్తమాన ఖలీఫా నా గురించే చెప్పినారని లేదా నాతో మాట్లాడేవారని సదా అనేవారు. 11 సం॥ల ఒక కుమారుడు, 12 సం॥ల ఒక కూతురున్నారు.

రెండవ ప్రస్తావన సలీమా మీర్ మాజీ సదర్ లజ్న ఇమాఇల్లాహ్ కరాచి గారిది. వీరు అబ్దుల్ ఖాదిర్ డార్ గారి సతీమణి. వీరు కూడ 17 మార్చి 2018వ తేదీన 90 స॥ల వయసులో మృతి చెందిరి. వారి తండ్రి మీర్ ఇలాహి బఖ్ష్ గారు అనుచరులు. షేఖ్ పూర్ జిల్లా గుజరాత్‌కు చెందినవారు. 1904 సం॥లో బైఅత్ చేసిరి. వారి తల్లి మర్యమ్ బేగం గారు మద్రసతుల్ ఖవాతీన్ విద్యార్థిని. పవిత్ర ఖుర్‌ఆన్ పాఠములతో వారికి ప్రత్యేక అనుబంధముండెను. వివిధ స్థాయిలలో వారికి లజ్న పనులు చేసే అవకాశము లభించెను. 1981 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ గారు వారిని మున్తజిమ కమిటికి అధ్యక్షురాలిగా నియమించిరి. నన్ను కమిటి అధ్యక్షురాలిగా నియమించినప్పుడు నేను దుఆలు మొదలు పెట్టితిని. చాలా దుఃఖముతో అల్లాహ్ తఆలాతో సహాయము అడిగితిని. పని మొదలు పెట్టితిని. కార్యవర్గ సమావేశాలను వెంట వెంటనే పిలవడం మొదలు పెట్టితిని. మజ్లిసులను సందర్శించడం మొదలు పెట్టితిని. వారికి విధేయత, జమాఅత్ వ్యవస్థతో కలిసుండుట, ఇస్లామీయ ప్రవర్తనలను అలవర్చుకొనుట, దురాచారములకు వ్యతిరేకంగా యుద్ధము చేయుట, నిరాధార విమర్శలు చేయకూడదని నేను పదే పదే చెప్పితిని. 1986 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె వారిని సదర్ లజ్న కరాచిగా నియమించిరి. 1986 నుండి 1997 వరకు వారు సదర్ లజ్నగా విధులు నిర్వహించిరి. పుస్తకముల ముద్రణలో లజ్న కరాచి ఎంతో ఎక్కువ సేవలందించిరి. వాటిలో 60 పుస్తకములు, రెండు ప్రత్యేక సంచికలు వారి అధ్యక్షతన ముద్రించబడెను. వారి హయాంలో దాయి ఇలల్లాహ్ తరగతులు ప్రారంభమయ్యెను. ఇందుకు అల్లాహ్ తఆలా కృపానుసారము మీరు చాలా మంచిగా సేవలందించుచున్నారు. హృదయపూర్వకంగా దుఆలు వెలువడును, అల్లాహ్ తఆలా మీ వయసు, ఆరోగ్యము, ఆనందములలో కూడ శుభము కలిగించుగాక! వారి తోటి సేవకురాళ్లకు కూడ ఇహపరలోకము లో గొప్ప ప్రతిఫలము నొసంగుగాక! అని హజ్రత్ ఖలీపతుల్ మసీహిర్రాబె చాలా సంతృప్తిని వ్యక్త పరచిరి.

వీరి సేవల గురించి చాలా సంఘటనలు గలవు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహ్మహుల్లాహ్, హజ్రత్ ఖలీపతుల్ మసీహిస్సాలిస్ రహ్మహుల్లాహ్ వీరి సేవలను చాలా కొనియాడారు. ఒక ఉత్తరములో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహ్మహుల్లాహ్ ఇట్లు వ్రాసిరి. మీ ద్వారా లజ్న కరాచి నివేదిక, వినమ్రపూర్వక విశ్వాసభరిత భావాలు అందినవి. నేను మీరందరి మనోభవాలను, వినమ్రతను హృదయపూర్వకంగా గౌరవిస్తాను. మీ మేలు కొరకు సదా నా పోషకునితో కోరుతాను. నాకు ప్రియమైన రోజుల జ్ఞాపకాలను అల్లాహ్ తఆలా గతము కంటే గొప్ప రీతిలో తిరగి తేవాలని వేడుకుంటాను.

నలుగురు కుమార్తెల తరువాత ఒక కుమారుడు జన్మించెను. కొంత కాలము తరువాత అతడు మృతి చెందెను. అల్లాహ్ న్యాసమైనందున అతడు తిరిగి తీసుకొనెనని ఎంతో సహనము, ధైర్యముతో చెప్పేవారు. ఖలీఫాను ఎన్నడు వీడకూడదని, ఖిలాఫత్‌తో సత్సంబంధము కలిగివుండాలని ఎల్లప్పుడు చెప్పేవారని పిల్లలు అంటున్నారు.

ఎంతో పకడ్బందీగా ముసుగు ధరించేవారు. ముసుగు విషయములో ఎక్కడైనా బలహీనత చూచినచో ఇతరుల మనసు నొప్పించకుండా మంచి రీతిలో నచ్చజెప్పేవారు.

అమతుల్ బారి నాసిర్ గారిట్లు వ్రాసిరి. ఆపా సలీమా మీర్ గారితో అల్లాహ్ తఆలా సుదీర్ఘ కాలము వరకు సేవలు తీసుకున్నాడు. వారిప్పుడు ప్రపంచములో లేకున్నను వారి ద్వారా శిక్షణ పొందిన అనేక సభ్యురాళ్లు ప్రపంచ నలుమూలలలో లజ్నా పనులు చేయుచు వారి నామము, పనిని సజీవంగా వుంచుదురు.

అమతున్నూర్ గారు కరాచి నుండి ఇట్లు వ్రాసిరి. సలీమా మీర్ గారు ఎంతో అప్యాయతతో చూసుకునేవారు, నిస్వార్థపరురాలు, తమ వ్యక్తిత్వాన్ని విస్మరించి ఇతరుల పనులను ప్రోత్సహించేవారు, చిరునవ్వుతో సంభాషించేవారు.

కరాచి ఇషాఅత్ కార్యదర్శి గారిట్లు వ్రాసిరి. ఆపా సలీమా మీర్ గారితో 1986 సం॥ నుండి సేవలందించే అవకాశము లభించెను. వారు చాలా వినయ విధేయతలు కలిగి వుండిరి. కరాచిలో అత్యంత ఉత్సాహముతో సేవలందించే ఒక మహిళ జమాఅత్ నుండి వెనుకకు జరిగిన తరువాత వారు తీవ్ర అనారోగ్యానికి గురైనారని తెలియగా వారి వద్ద జమాఅత్‌నకు చెందిన కొన్ని అరుదైన వస్తువులు వున్నాయని తెలిసెను. సలీమా గారి ఆధ్వర్యములో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహ్మహుల్లాహ్ దుఆలతో ఎంతో వివేకముతో వారిని సంప్రదించిరి, కాని వాటిని పొందకముందే ఆమె మృతి చెందెను. ఇటువంటి సామాగ్రి ఏమైనా వున్నచో మాకు అందించండి! మేము తగిన ధర చెల్లిస్తామని వారి బంధువున్ని సంప్రదించి చెప్పబడెను. ఆ తరువాత ఒక పెట్టె లభించెను. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర హస్తముతో వ్రాసిన ఉత్తరములు, హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రచనలు కూడ లభించినవి. ఆ పెట్టె కూడ చాలా చరిత్రాత్మకమైనది. దానిని వారు ఎంతో వివేకముతో పొందిరి.

చాలా మర్యాదస్తురాలు, సాహసవంతురాలు, ఓపిక, సహనము పాటించేవారు, ఖిలాఫత్‌తో సత్సంబంధము కలిగివుండేవారు, ఖిలాఫత్‌తో సంబంధము కలిగివుండాలని నొక్కిచెప్పేవారు, సత్కర్మలు పాటించేవారు, పుణ్యమును ఆదేశించేవారు, తమ వారికి, పరయవారికి అందరికి మంచిని ఉపదేశించేవారు, అల్లాహ్ తఆలాపై గట్టి నమ్మకము కలిగి, అల్లాహ్ తఆలా ఇష్టముపై రాజీ పడేవారని అందరు వ్రాసిరి. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్తులను పెంచుగాక! వారి పిల్లలు కూడ, వారి కుమార్తెలు కూడ వారి పుణ్యములను కొనసాగించుదురు గాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................